గ్రామాలాభివృద్ధికి ప్రభుత్వం కృషి

కొమిరెడ్డిపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే జీఎంఆర్

దేవరకద్ర రూరల్(చిన్న చింతకుంట), ఫిబ్రవరి 19 : రాష్ట్రంలో గ్రామాలను అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం చిన్నచింతకుంట మండలం దమగ్నాపూర్‌లో సీసీరోడ్ల నిర్మాణానికి భూమి పూజలు చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతిఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మూసాపేట మండలంలో..

మూసాపేట, ఫిబ్రవరి 19 : గ్రామాల అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. అడ్డాకుల మండలం పోన్నకల్‌లో సోమవారం ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి పర్యటించారు. అదేవిధంగా మూసాపేట మండల కేంద్రం తోపాటు ఆయా గ్రామాల్లో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. మండల కేంద్రంలో విద్యార్థులకు సైకిల్స్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బగ్గి కృష్ణయ్య, శెట్టి శేఖర్, శ్రీహరి, నాగిరెడ్డి, కొండా జగదీశ్వర్, సీజీ గోవర్ధన్, విజయ్ మోహన్‌రెడ్డి, హేమవర్ధన్‌రెడ్డి, తిరుపతయ్యగౌడ్, లక్ష్మీనారాయణ, కృష్ణయ్య, నారాయణ పాల్గొన్నారు.

ఇష్టంగా చదివితేనే లక్ష్యాన్ని సాధించగలం

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

విద్యార్థినులకు పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మక్తల్ టౌన్, ఫిబ్రవరి 19 : ప్రతి విద్యార్థి ఇష్టంగా చదివినప్పుడే లక్ష్యాన్ని సాధించగలుగుతామని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. సోమవారం జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఎగ్జామ్ ప్యాడ్‌లు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై నిర్లక్ష్యం చేయొద్దని చెప్పారు. టెన్త్ విద్యార్థులు ఈసారి పరీక్షల్లో మంచిమార్కులు సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. అనంతరం మక్తల్ ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శివాజీ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అలాగే నల్లజానమ్మ ఆలయం నుంచి ప్రారంభమైన శివాజీ మహరాజ్ జయంతి శోభాయాత్రలో రాజకీయ, వీహెచ్‌పీ బజరంగ్‌దళ్, ఆర్ఎస్ఎస్ నాయకులు పాల్గొన్నారు. మక్తల్ పట్టణంలోని వీరప్ప ఆలయంలో ఎమ్మెల్యే వాకిటి ప్రత్యేక పూజలు నిర్వహించి, బండారు మహోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని బండారును అందించారు.

ఎప్పటికప్పుడు ఓటరు నమోదు పరిశీలించాలి

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 19 : రానున్న పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి నియోజకవర్గాల వారీగా ఓటరు జాబితాను ఎప్పటికప్పుడు పరిశీలించి ఎలాంటి దరఖాస్తులు వచ్చిన వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ స్పష్టం చేశారు. సోమవారం హైదరాబాద్ నుంచి వీసీ ద్వారా కలెక్టర్ రవినాయక్‌తో మాట్లాడారు. ఎన్నికల సిబ్బందికి వెంటనే శిక్షణ కార్యక్రమాలు ఆరంభించాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ఉన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Thompally Village కి చెందిన Smt. Boya Pallavi W/o Kanthaiah, aged 32 years, Occ: Household, R/o H.No.1-31, Thompally Village, Chowdergudem Mandal, Ranga Reddy Dist. **Applicant / Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ గారికి ఇబ్బీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇబ్బీ ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (7) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇబ్బీ ఆస్తిపై ఎలాంటి అభ్యంత రములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ వారు పెడ్గాల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY: Residential house part of Plot, an extent 100 Sq.yards, in Sy.No.114/E situated within the limits of Nagasala Village, Jadcherla Mandal, Mahabubnagar Dist., **Bounded by: East:** Remaining open plot, **West:** Plot of M. Raju, **North:** Road, **South:** Well belongs to Vendor.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760



మహబూబ్‌నగర్‌టౌన్ : శివాజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం



జడ్చర్లటౌన్ : పాతబజార్‌లో శివాజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న యువకులు

మరికల్ : తీలేరులో ఛత్రపతి శివాజీజ యంతిజ రుపుకుంటున్నయువకు లు

ఛత్రపతి శివాజీ పౌరుషానికి ప్రతీక

- ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు
- ఊరూరా బైక్ ర్యాలీలు, అన్నదాన కార్యక్రమాలు
- గ్రామాల్లో శోభాయాత్ర నిర్వహించిన నిర్వాహకులు
- రక్తదానం చేసిన యువత

మరికల్, ఫిబ్రవరి 19: ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి ఉత్సవాలను మండల కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. యువక మండలి, ఛత్రపతి శివాజీ యువసేన, ఏబీవీపీ, బజరంగ్‌దళ్, వీహెచ్‌పీ ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. తీలేరులో శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి మిఠాయిలు పంచారు. అప్పంపల్లి, కన్మనూర్‌లో శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. మద్వార్‌లో జయంతి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బజరంగ్‌దళ్ నాయకులు రవి, రాజు, అనిల్‌కుమార్‌రెడ్డి, శివాజీ యువసేన నాయకులు రాజు, రాజేశ్, నరేశ్, నిఖిల్, యాదయ్య, రాంప్రకాశ్‌గుప్త పాల్గొన్నారు.

మహ్మదాబాద్ మండలంలో..

మహ్మదాబాద్, ఫిబ్రవరి 19: ఛత్రపతి శివాజీ మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి భారత దేశ వీతత్వాన్ని చాటారని ఆయాగ్రామాల యువజన సంఘల నాయకులు పేర్కొన్నారు. శివాజీ జయంతి సందర్భంగా సోమవారం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. యువకులు ర్యాలీలు నిర్వహించి, శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు.

శివాజీకి నివాళి

మహబూబ్‌నగర్‌టౌన్, ఫిబ్రవరి 19 : జిల్లా కేంద్రంలోని శెట్టికాంప్లెక్స్ కూడలిలోని శివాజీ విగ్రహానికి సోమవారం హనుమాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఫౌండర్ వెంకటేశ్, నాయకులు నరేందర్, కరాటే విద్యార్థులు పాల్గొన్నారు.

దామరగిద్ద మండలంలో..

దామరగిద్ద, ఫిబ్రవరి 19: మండల కేంద్రంలో శివాజీ మహరాజ్ జయంతి ఉత్సవాలు స్వామి వివేకానంద కూడలిలో మాజీ సర్పంచ్ వన్నడి ఆశమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన హిందూ సమాజానికి, దేశానికి చేసిన సేవలను వివరించారు. కార్యక్రమంలో గ్రామ యువకులు పాల్గొన్నారు.

దేవరకద్ర : గోపన్‌పల్లిలో ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

దేవరకద్ర మండలంలో..

దేవరకద్ర, ఫిబ్రవరి 19 : మండల కేంద్రం తోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని గోపన్‌పల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ ఆవిష్కరించారు. అదేవిధంగా మండల కేంద్రంలో విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్, శివాజీ సేన ఆధ్వర్యంలో పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించి శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు కొండ గోవర్ధన్‌రెడ్డి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు డోకూర్ పవన్‌కుమార్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, రాందేవ్‌రెడ్డి, బుచ్చన్న, కుమ్మరి బాబు పాల్గొన్నారు.

గండీడ్ మండలంలో..

గండీడ్, ఫిబ్రవరి19: మండల వ్యాప్తంగా శివాజీ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. గండీడ్, వెన్నాచేడ్, సల్కర్‌పేట్, పగిడ్యాల్, పెద్దవార్వల్, చిన్నవార్వల్, రుసుంపలి, కొంరెడ్డిపల్లి గ్రామాల్లో శివాజీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొంరెడ్డిపల్లిలో జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేశారు.

బాలానగర్ మండలంలో..

బాలానగర్, ఫిబ్రవరి 19 : మండలంలోని మోతిఘణపూర్‌లో సోమవారం ఛత్రపతి శివాజీ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యువకులు బైక్ ర్యాలీ నిర్వహించారు.

జడ్చర్ల పట్టణంలో..

జడ్చర్లటౌన్, ఫిబ్రవరి19: జడ్చర్లలోని పలు చోట్ల శివాజీ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. బాదేపల్లి పాతబజార్‌లోని ఆంజనేయస్వామి ఆలయం సమీపంలో శివాజీ సేవా సంఘం ఆధ్వర్యంలో శివాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సాయంత్రం శివాజీ విగ్రహాన్ని ఊరేగింపు నిర్వహించారు. వీరశివాజీనగర్ కాలనీలో శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలోనూ శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రహీం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మీనాజ్ పాల్గొన్నారు.

రాజాపూర్‌లో..

రాజాపూర్, ఫిబ్రవరి 19 : యువతరం శివాజీని ఆదర్శంగా తీసుకోవాలని ఎంపీపీ సుశీల అన్నారు. సోమవారం ఆమె మండల కేంద్రంలో ఆరెకటికే సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో శివాజీ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో అరె కటికే సంఘం అధ్యక్షుడు కిషన్‌జీ, మాజీ సర్పంచ్ బచ్చిరెడ్డి, నరహరి, గోవర్ధన్‌రెడ్డి, రమేశ్‌నాయక్, విక్రమ్‌రెడ్డి, రాజేశ్, సత్యయ్య, యాదగిరి, నర్సింహులు పాల్గొన్నారు.

మిడ్జిల్‌లో..

మిడ్జిల్, ఫిబ్రవరి 19: మండల కేంద్రంలో యువకులు సోమవారం శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంత రం ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రశాంత్, వెంకటేశ్, సాయి, కృష్ణయాదవ్, పవన్, శ్రీకాంత్, అరవింద్, శివుడు పాల్గొన్నారు.

నవాబ్‌పేటలో..

నవాబ్‌పేట, ఫిబ్రవరి 19 : మండల కేంద్రంతోపాటు కారుకొండ, రుద్రారం తదితర గ్రామాల్లో సోమవారం ఛత్రపతి శివాజీ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. కారుకొండలో ఆదర్శ యువజన సంఘం ఆధ్వర్యంలో శివాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. నవాబ్‌పేటలో సీనియర్ సిటిజన్స్ ఫోరం ఆధ్వర్యంలో ఛత్రపతికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సభ్యులు రమేశ్, కృష్ణగౌడ్ ఉన్నారు.

నారాయణపేటలో..

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 19 : పట్టణంలో ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్, హిందూ వాహిని ఆధ్వర్యంలో శివాజీ మహరాజ్ శోభాయాత్ర వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు తరుణ్, రఘువీర్‌యాదవ్ పాల్గొన్నారు.

నర్వ మండలంలో..

నర్వ/కృష్ణ, ఫిబ్రవరి19: ధైర్యానికి, ధీరత్వానికి మరో పేరు ఛత్రపతి శివాజీ అని నర్వ ఎస్సై కురుమయ్య అన్నారు. సోమవారం నర్వ మండలం రాయికోడ్‌లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శివాజీ జయంతి వేడుకలకు ఆయన హాజరై మాట్లాడారు. అదేవిధంగా కృష్ణ మండలంలోని హిందుపూర్, గుడెబల్లూర్, ముడుమాల, కున్సి తదితర గ్రామాల్లో యూత్ ఆధ్వర్యంలో సోమవారం శివాజీ జయంతిని నిర్వహించారు.

నవాబ్‌పేట:రా ర్యాలీని ర్వహిస్తున్నయువ కులు

వందశాతం వసూలు చేయాలి

మహబూబ్‌నగర్‌టౌన్, ఫిబ్రవరి 19: ఆస్తి పన్ను, నల్లా చార్జీలు వందశాతం వసూలు చేయాలని అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ అన్నారు. సోమవారం తనచాంబర్‌లో ఆస్తి పన్ను, నల్లా బిల్లుల వసూలుపై మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. వార్డులకు కేటాయించిన ప్రత్యేక అధికారులు రోజు పర్యవేక్షణ చేట్టాలని, మొండిబకాయి దారులకు నోటీసులు ఇవ్వాలన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ పవన్‌కుమార్, ఎంఈ బస్వారాజ్, టీపీవో లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

ఫిల్టర్ ఇసుక స్థావరంపై పోలీసుల తనిఖీలు

- 9 ఇసుక టిప్పర్లు పట్టివేత

జడ్చర్లటౌన్, ఫిబ్రవరి 19: జడ్చర్ల మండలంలోని ఉదండాపూర్ రిజర్వాయర్ వద్ద అక్రమ ఫిల్టర్ ఇసుక తయారీ స్థావరంపై జడ్చర్ల పోలీసులు సోమవారం ఆకస్మిక దాడులు నిర్వహించి, తొమ్మిది ఇసుక టిప్పర్లను పట్టుకున్నారు. దీంతో డ్రైవర్లు అక్కడి నుంచి పారిపోయారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఆదిరెడ్డి తెలిపారు.

ఎంపీడీవోకు సన్మానం

జడ్చర్ల, ఫిబ్రవరి 19: జడ్చర్ల మండలానికి నూతనంగా వచ్చిన ఎంపీడీవో బాల్‌రెడ్డిని సోమవారం మాజీసర్పంచులు సన్మానించారు. సన్మానించిన వారిలో మాజీ సర్పంచులు ప్రభాకర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, రాములునాయక్, రవీందర్‌రెడ్డి ఉన్నారు.

ఆలయాభివృద్ధికి సేవాభావంతో పనిచేయాలి

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

పాలకమండలి కమిటీతో ఎమ్మెల్యే యెన్నం

పాలమూరు, ఫిబ్రవరి 19 : మహబూబ్‌నగర్ రూరల్ మండలం మన్యంకొండ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ నూతన పాలక మండలి ప్రమాణస్వీకారానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి హాజరై మాట్లాడారు. లక్ష్మీవేంకటేశ్వరస్వామి వారి సేవలో పాలకమండలి సభ్యులుగా అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. భగవంతుని సేవ చేస్తూ, భక్తులకు సౌకర్యాలు కల్పిస్తూ, ఆలయ అభివృద్ధి కోసం పని చేయాలని చెప్పారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అలహరి మధుసూదన్‌కుమార్, ఈవో శ్రీనివాసరాజు, పాలకమండలి సభ్యులు గోవిం ద్, ప్రభాకర్‌రెడ్డి, అలువేలు మంగమ్మ, శంకర్, సుధ, వనజ, బాలరాజు పాల్గొన్నారు.

21న కోస్గికి సీఎం

కోస్గి, ఫిబ్రవరి 19 : ముఖ్యమంత్రి హోదాలో సీఎం రేవంత్‌రెడ్డి తొలిసారిగా సొంత నియోజకవర్గమైన కొడంగల్‌కు రానున్నారు. ఈనెల 21న కోస్గి మున్సిపాలిటీ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. ఈ నేపథ్యంలో హెలీప్యాడ్, సభా స్థలం, బారికేడ్స్, పార్కింగ్, ఏర్పాట్లను కలెక్టర్ శ్రీహర్ష, ఎస్పీ యోగేశ్‌గౌతం, డీఎస్పీ లింగయ్య, సీఐ రామ్‌లాల్, అధికారులతో కలిసి పరిశీలించారు.

'సమస్యలకు పరిష్కారం చూపండి'

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 19 : ప్రతి సమస్యకు పరిష్కారం చూపాల్సిన బాధ్యత అధికారులపై ఉందని కలెక్టర్ జి. రవినాయక్ చెప్పారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ ప్రజాఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు అధికారులను సంప్రదించిన సమయంలో ఆ సమస్య పరిష్కార మార్గం చూపించాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు. పరిష్కారం కాకపోతే సమస్యను వివరంగా తెలియజేయాలని చెప్పారు. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ మోహన్‌రావు ఉన్నారు.

క్రమశిక్షణతో శిక్షణ పొందాలి

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, ఫిబ్రవరి 19: పోలీసు ఉద్యోగం క్రమశిక్షణకు మారుపేరు అని, ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో పోలీసు శిక్షణ పొందాలని మహబూబ్‌నగర్ ఎస్పీ హర్షవర్ధన్ సూచించారు. పోలీసు ఉద్యోగం సాధించిన 179 మంది సోమవారం మహబూబ్‌నగర్ జిల్లాకు శిక్షణ నిమిత్తం పోలీసు పరేడ్ మైదానంలో రిపోర్టు చేశారు. అయితే వీరిలో 163 మంది హాజరుకాగాచ వారికి పోలీసు కిట్ వస్తువులను ఎస్పీ అందజేశారు. ఈ నెల 21నుంచి జడ్చర్లలో పోలీసు శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఎస్పీ సురేందర్, ఏఆర్ డీఎస్పీ, ఆర్ఐలు, ఏపీ పాల్గొన్నారు.

బాధితులకు ధైర్యం కల్పించాలి: ఎస్పీ

నారాయణపేట, ఫిబ్రవరి 19: భరోసా సెంటర్‌కు వచ్చే బాధితులకు ధైర్యం కల్పించాలని ఎస్పీ యోగేశ్‌గౌతమ్ అన్నారు. సోమవారం భరోసా సెంటర్‌కు సంబంధించిన టీం సభ్యులు ఎస్పీ కార్యాలయంలో ఎస్పీని కలిసి పూలమొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హింసకు గురైన బాధితులు పోలీస్ స్టేషన్లు, దవాఖానకు దూరంగా ఉండేవారు భరోసా సెంటర్‌కు రావడం జరుగుతుందన్నారు. భరోసా సెంటర్‌కు వచ్చే వారికి సరైన వైద్య సదుపాయం, భరోసా, ధైర్యం కల్పించి కౌన్సెలింగ్ నిర్వహించాలన్నారు. పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో 8 ఫిర్యాదులు అందాయని అధికారులు తెలిపారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, శ్రీ చంద్రప్ప తండ్రి దాసన్న, గ్రామము కుర్వగేలి, దేవరకద్ర, మండలము దేవరకద్ర, జిల్లా మహబూబ్‌నగర్ వాస్తవ్యులు స్వార్జితం క్రింద సంపాధించిన ఆస్థిని తనఖా పెట్టుకొని శ్రీరామ్ ఫైనాన్స్, L.T.D. షాద్‌నగర్ బ్రాంచి వారు లోన్ ఇవ్వడానికి నిశ్చయించినారు, కావున ఎవరికైన ఆరోపణలు గాని ఆక్షేపణలు గాని ఉన్న యెడల 3 రోజులలోగా మా బ్రాంచి నందు సంప్రదించగలరు. లేనిచో ఈ యొక్క ఆస్థిపై ఎలాంటి వివాదాలు లేనివిగా పరిగణించి మా క్లయింట్ ముందుకు కొనసాగుతారు.

ఆస్థి వివరాలు: బల్సుపల్లి గ్రామము, దేవరకద్ర మండలము, మహబూబ్‌నగర్ జిల్లా, బల్సుపల్లి గ్రామ శివారులోని సర్వే నెం.191/ఊ లోని ప్లాటు నం.37, యొక్క వైశాల్యము 150 చ॥ గజముల పాట్లు కలదు.

హద్దులు : తూర్పు : ప్లాటు నెం.20, **పడమర :** 25 ఫీట్ల రోడ్డు, **ఉత్తరము:** ప్లాటు నెం.38, **దక్షిణము:** ప్లాటు నెం.36.

బి.రాజశేఖర్ రాజు, అడ్వకేట్
ఇం.నెం. 12-24, నెహ్రూ కాలనీ, షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ
రాష్ట్రం. సెల్: 9849415189

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, శ్రీ మహమ్మద్ అహ్మద్ తండ్రి మహమ్మద్ అబ్బుల్ ఖాదర్, గ్రా॥ వల్లబ్‌నగర్, మహబూబ్‌నగర్ టౌన్, జిల్లా మహబూబ్‌నగర్ వాస్తవ్యులు స్వార్జితం క్రింద సంపాధించిన ఆస్థిని తనఖా పెట్టుకొని శ్రీరామ్ ఫైనాన్స్, షాద్‌నగర్ బ్రాంచి వారు లోన్ ఇవ్వడానికి నిశ్చయించినారు. కావున ఎవరికైన ఆరోపణలు గాని ఆక్షేపణలు గాని ఉన్న యెడల 3 రోజులలోగా మా బ్రాంచి నందు సంప్రదించగలరు. లేనిచో ఈ యొక్క ఆస్థిపై ఎలాంటి వివాదాలు లేనివిగా పరిగణించి మా క్లయింట్ ముందుకు కొనసాగుతారు.

ఆస్థి వివరాలు: గ్రామము అన్నసాగర్, మం॥ భూత్పూర్, జిల్లా మహబూబ్‌నగర్ అన్నసాగర్‌లోగల గృహము నెం.3-7 బ్లాక్ నెం.3 గల గృహము, 160 చదరపు గజములు కలదు.

హద్దులు : తూర్పు : ఖాళీ స్థలము, **పడమర:** ఖాళీ స్థలము, **ఉత్తరము:** చట్టలి పెంటమ్మ గారి గృహము, **దక్షిణము:** కచ్చ రోడ్డు.

బి.రాజశేఖర్ రాజు, అడ్వకేట్
ఇం.నెం. 12-24, నెహ్రూ కాలనీ, షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ
రాష్ట్రం. సెల్: 9849415189

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Murahariddoddi Village కి చెందిన Chette Jindappa S/o C. Jindappa, age 32 years, Occ: Agri., R/o H.No.7-17, Murahariddoddi Village, Krishna Mandal, Narayanpet Dist., **Applicant/Borrower** Chette Laxmi W/o C. Jindappa, age 52 years, Occ: Agri., R/o H.No.7-17, Murahariddoddi Village, Krishna Mandal, Narayanpet Dist. **Co-Borrower/Prop.Holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, నారాయణపేట బ్రాంచ్ గారికి ఇబ్బీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇబ్బీ ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (5) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇబ్బీ ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, నారాయణపేట బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY
Residential house bearing No.1-1-h-15/3, assessment No.185, Ground Floor, RCC plinth area 1040.53 SFT., constructed in open residential plot admeasuring 303.40 Sq.Yrds., situated at Murahariddoddi Village, Krishna Mandal, Narayanpet Dist., which is bounded as under : **East:** 4Ft Seri, **West:** Road, **North:** Road, **South:** Open place of Kurva Shivanna.

MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Gorlonibai Village కి చెందిన K. Bhagya Laxmi, W/o A. Sakirappa, age 38 years, Occ: Housewife, R/o H.No.6-89, Gorlonibai Village, Maddur Mandal, Narayanpet Dist., **Applicant/Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, నారాయణపేట బ్రాంచ్ గారికి ఇబ్బీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇబ్బీ ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రస్సుకు (5) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇబ్బీ ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, నారాయణపేట బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY
(1) Residential open plot admeasuring 111.83 Sq.Yrds., out of Sy.No.130u situated at Bhuneed Village Shivara of Maddur Mandal, Narayanpet Dist., which is bounded as under : **East:** Plot of T. Manohar Singh, **West:** Plot of Narva Sreenu, **North:** Plot of Narva Sreenu, **South:** Bandagonda Road.
(2) Residential open plot admeasuring 111.11 Sq.Yrds., out of Sy.No.130u situated at Bhuneed Village Shivara of Maddur Mandal, Narayanpet Dist., which is bounded as under : **East:** 12 Ft. wide Road, **West:** Plot of K.Bhagya Laxmi (purchased from K. Rafi), **North:** Plot of B. Manohar Singh, **South:** Bandagonda Road.

MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

గ్రామాలాభివృద్ధికి ప్రత్యేక కృషి

- జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి